విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 19 ఫిబ్రవరి 2025 8 పేజీలు

పీకే నివేదికతో వ్యూహం మారేనా?

- ప్రశాంత్ కిషోర్ గ్రౌండ్‌పై సర్వత్రా చర్చ
- నివేదిక వెల్లడించిన వ్యూహకర్త
- పాలన, ప్రజాభిప్రాయంపై లోకేష్‌కు వివరించిన పీకే

విశాలాంధ్రబ్యూరో-ఏలూరు: రాష్ట్రంలో బిజెపి,జనసేన అధికారంలో ఉంటూనే సొంతంగా బలం పెంచుకోవడం పైన కొత్తవ్యూహాలు అమలు చేస్తున్నాయి. తాము బలోపేతం అయ్యేందుకు ప్రస్తుత సమయమే సరైందిగా బిజెపి,జనసేన భావిస్తున్నాయి. ఈ సమయంలోనే మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ప్రశాంత్ కిషోర్‌తో భేటీ అయ్యారు. ఎన్నికల ముందు టిడిపికి వ్యూహాలు, సూచనలు అందించిన ప్రశాంత్ కిషోర్ ఇప్పుడు ఏపీలో పరిస్థితులపై ఇచ్చిన గ్రౌండ్ రిపోర్టులో కీలక అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వ పనితీరుపై రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా ప్రశాంత్ కిషోర్ లోకేష్ కు వివరించినట్లు తెలుస్తోంది. టిడిపి, జనసేన,బిజెపి కూటమినేతల మధ్య పలుచోట్ల సమన్వయం లోపించిన విషయాన్ని కూడా ప్రశాంత్ కిషోర్ వివరించారని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ కూటమినేతల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయో కూడా వివరించినట్లు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలో పలు సందర్భాల్లో పీకే టిడిపి అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఏపీలో జగన్ ఓటమి ఖాయమని ముందుగానే పీకే చెప్పుకొచ్చారు. టిడిపికి పనిచేస్తున్న రాబిన్ శర్మ టీం తో కలిసికొని కీలక వ్యూహాలు,సూచనలు ఆ సమయంలోనే ప్రశాంత్ కిషోర్ టిడిపికి అందించారు. మంత్రి లోకేష్, ప్రశాంత్ కిషోర్ భేటీ వెనుక ఉన్న అంశాలను ఆసక్తికరంగా పరిశీలిస్తే అనేక విషయాలు అవగతమవుతాయి.

గ్రౌండ్ రియాల్టీ...

ఇప్పుడు ఏపీ తో పాటుగా తెలంగాణ రాజకీయాల పైన లోకేష్‌తో ప్రశాంత్ కిషోర్ చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో బిజెపి స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపితో కలిసి వెళ్లాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదన చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతో ఈ అంశం పైన ప్రశాంత్ కిషోర్ తో లోకేష్‌తో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. తెలంగాణలో టిడిపి యాక్టివ్ అయ్యే అవకాశం, గ్రేటర్‌తో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సమీ కరణాలు, కాంగ్రెస్ ప్రభుత్వం బలం.. బలహీన తల పైన ఈ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమా చారం. అదే సమయంలో ఏపీలో ప్రభుత్వం పైన ప్రజలలో ఉన్న అభిప్రాయం,కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడిన అంశాలను ప్రశాంత్ కిషోర్ నివేదిక రూపంలో లోకేష్ కు అందించినట్లు తెలుస్తోంది.

పి.కె. నివేదికతో మారనున్న రాజకీయ సమీకరణాలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 8 నెలల పాలన పైన టిడిపి నాయకత్వం ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి నుంచి సమాచారం సేకరిస్తోంది. పథకాల అమలు విషయంలో వస్తున్న ఫీడ్ బ్యాక్‌తో వాటిని అమలు చేయాలని ఆలోచన చేస్తోంది. పవన్, బిజెపి రాజకీయ వ్యూహాల పైన టిడిపి అప్రమత్తమవుతోంది. వారితో సఖ్యతగా ఉంటూనే..రాజకీయ పరిణామాలకు అనుగుణంగా భవిష్యత్తు నిర్ణయాలను తీసుకుంటోంది. దీంతో ప్రధానంగా కూటమి పాలన పైన ప్రజలలో ఉన్న అంచనాలు, రాజకీయంగా మారుతున్న లెక్కల గురించి ప్రశాంత్ కిషోర్ కీలక సూచనలు,ఏ విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలో సూచించినట్లు తెలిసింది. ఇప్పుడు పీకే సూచనల మేరకు రాజకీయంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు అమలవుతాయనేది ఆసక్తికరంగా మారుతోంది.

తాబేళ్ల రక్షణకు చర్యలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -నర్సాపురం: సముద్ర పర్యావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక పరిరక్షణ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం నరసాపురం మండలం సముద్ర తీర ప్రాంతం చినమైన వానిలంక గ్రామంలో తాబేళ్ల గుడ్లు సంరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుడ్ల సేకరణ - సంరక్షణ

- పునరుత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. అటవీశాఖ అధికారులను గుడ్లు సంరక్షణకు చేపట్టిన మిగతా 2లో

కులగణన నిర్వహించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన నిర్వహించి వెనుక బడిన, అణగారిన కులాల జనాభా ప్రాతిపదికన ఆయా కులాల అభివృద్ధికి సంక్షేమానికి నిధులు, రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ జిల్లా సమితి సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు అధ్యక్షతన భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశంలో కోనాల మాట్లాడుతూ ఇళ్ల స్థలాలపై

కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామన్న హామీ నెరవేర్చాలని కోరుతూ సీపీఐ చేపట్టిన ఇళ్ల స్థలాలు అర్జీలు నింపే కార్యక్రమం జిల్లా వ్యాపితంగా నిర్వహించి మార్చి 15 న జిల్లా కలెక్టర్ కు ఇళ్ళ స్థలాల అర్జీలు అందిస్తామన్నారు. ఇళ్ళ స్థలాల సమస్య తీవ్రంగా వుందని త్వరితంగా పేదల ఇళ్ళ స్థలాలు సమస్య పరిష్కరించా లని కోనాల కోరారు. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రియల్ 14న అంబేద్కర్ జయంతి వరకు రాజ్యాంగం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణకు, సామాజిక న్యాయం కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపడతామన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఈ ఏడాది పొడవునా డిశంబర్ 26 వరకు వాడవాడలా నిర్వహించి పార్టీ త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సెమినార్లు, సదస్సులు నిర్వహించాలని, పార్టీ సీనియర్ నేతలను సత్కరించాలని మిగతా 2లో

పీఎం సూర్యఘర్‌పై అవగాహన కల్పించాలి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పీఎం సూర్య ఘర్ ప్యానల్ ఏర్పాటు పురోగతి, పీఎం కుసుమ్ యోజన కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూముల గుర్తింపు వంటి ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఏపీఈపీడీసీఎల్, రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పీఎం సూర్య ఘర్ పథకం కింద 671 మంది తమ గృహాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి

సహజ సిద్ధంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం, ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీపై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సోలార్ ప్యానల్ తమ గృహాలపై మిగతా 2లో..

నన్నయ ఉపకులపతిగా ప్రసన్నశ్రీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర - రాజానగరం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ప్రొఫెసర్ సత్తుపాటి ప్రసన్నశ్రీ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను మంగళవారం విడుదల చేసింది. ప్రసన్నశ్రీ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలను కాపాడుకునేందుకు విశేష కృషి చేసి భగత, గదభ, కొలామి, కొండ దొర వంటి 19 గిరిజన భాషలకు లిపి రూపొందించిన తొలి మహిళామూర్తిగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ నిలిచారు. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 38 ఏళ్ల బోధనా అనుభవంలో ఎన్నో భాషా,సాహిత్య

సంస్కరణలకు కృషి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 10 సెమినార్లు నిర్వహించి, 60 సెమినార్లకు హాజరయ్యారు. 125 పరిశోధన వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి. ప్రసన్న శ్రీ చేసిన సేవలకు బెస్ట్ టీచర్ మిగతా 2లో..

ఆగిరిపల్లిలో సబ్‌జోన్ పోటీలు

విశాలాంధ్ర- ఆగిరిపల్లి : ఈనెల 21, 22 తేదీల్లో ఆగిరిపల్లిలో ప్రభుత్వ పాఠశాలల సబ్ జోన్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యిని పి.పుష్ప లత మంగళవారం

తెలిపారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు మండలాల్లోని క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో కబడ్డీ, కోకో వాలీబాల్, త్రో బాల్, 100, 200, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్, డిస్కస్ త్రో పోటీలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్, ఇన్‌ఛార్జి పిడి నాగేంద్రరావు, సుగుణరావు, ఉమా, నాగరాజు, రవీంద్ర, ప్రభాకర్, నాగేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విలేఖరిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: విలేకరులకు రక్షణ కల్పించాలని, మన్యం జిల్లా మక్కువ మండలంలో పత్రికా విలేకరి రామారావుపై దాడి చేసిన నాయకునిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లింగపాలెం మండలంలోని విలేకరులు తహసిల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇటు వంటి దాడుల వల్ల పాత్రికేయుల మనుగడ ప్రమాదంగా

మారిందని విలేకరులు అధికారులకు వివరించారు. విలేకరులకు రక్షణ కల్పించాలని, స్వేచ్ఛగా విధులు నిర్వర్తించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.విలేఖరి రామారావుపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి లతీఫ్,కుమార్ మంగళం నాయకత్వం వహించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేరాబత్తులకు పట్టం కట్టండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండవ లక్ష్మణరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు వార్డులలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖరంకు వేసి పట్టం కట్టాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి కృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి రామారావు, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, తూటిగుంట రాము, పాతూరి అంబేద్కర్, గుల్లపూడి శ్రీదేవి ,నాయుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కూలిన వృక్షానికి 24న వేలంపాట

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో గల రహదారులు భవనాలు శాఖ గెస్ట్ హౌస్ వద్ద పడిపోయిన వేప చెట్టుకు ఈ నెల 24వ తేదీన జంగారెడ్డిగూడెం ఆర్. అండ్. బి. కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆర్. అండ్. బి. డి. ఇ. హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా వెయ్యి రూపాయలు చెల్లించి , పాట పాడుకొని వెంటనే మొత్తం నగదు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, **KONISETTI RAJESH, S/o. Konisetti Vishnu Murthy,** D.NO: 12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. I have changed my name from **KONISEETI RAJESH, S/O KONISEETI VISHNU (Old name) to KONISETTI RAJESH (New name)** henceforth I am being called **KONISETTI RAJESH, S/o Konisetti Vishnu Murthy,** for all purposes.

ప్రసన్నశ్రీ (1వ పేజీ తరువాయి)

అవార్డ్స్, బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు, గిరిజన అరక బ్రహ్మ, దళిత సాహిత్య అకాడమి అవార్డు,ఉమెన్ అచీవర్స్ అవార్డు, నారీశక్తి అవార్డు,ఇండియన్ ఇండిజీనోస్ స్క్రిప్టేర్ అవార్డు వంటి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెను వరించాయి.

విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా, పరిశోధకురాలిగా, సెమినార్స్, వర్క్ షాప్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ నిత్య భాషా, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీగా నియమించడం హర్షణీయమని నన్నయ వర్సిటీకి చెందిన పలువురు అధికారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆదివాసీ మహిళకు వీసీ పదవి హర్షణీయం

ఆదివాసీ మహిళకు రాష్ట్రంలోనే అతిపెద్ద వర్సిటీగా పేరుగాంచిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమించడం హర్షణీయమని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.వరహాల దొర హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 9 ఉపకులపతిలలో జాబితాలో ఈమెకు అవకాశం ఇవ్వటం అభినందనీయమన్నారు.

దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

అవగాహన (1వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. వ్యవసాయంలో సౌర శక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్ యోజన్) పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై సౌర పంపులు, పునరుత్పాదక ఇంధన ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి జిల్లాలో అనువైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, పోలవరం ఎస్ఈ బి.ఏసుబాబు, డీఆర్డీవీ ఇన్చార్జి పీడీ ఎ. శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ జగ్గంపేట, పెద్దాపురం ఈఈలు బి. వీరభద్రరావు, ప్రభాకర్, ఇతర రెవెన్యూ, సర్వే అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించాలి (1వ పేజీ తరువాయి)

కోరారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతీ పార్టీ సభ్యుడు వంద రూపాయలు జాతీయ పార్టీకి నిధిగా చెల్లించాలని కోరారు.

కార్మికులకు గుదిబండగా మారిన 10 గంటల పని దినం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతు వ్యతిరేక నల్ల సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని కోనాల కోరారు. ఈ నెల 20న కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని, సంక్షేమ పథకాలతో ప్రజలు సోమరిపోతులవుతారని సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు శ్రేయో, సంక్షేమ రాజ్యాంగానికి విఘాతమని వీటిపై మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజల్లోకి వెళ్లాలని కోనాల కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పేదల పక్షాన పోరాడాలని, అప్పట్లో నిర్మించిన టిడ్కో ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని వీటి పంపిణీపై పేదల తరఫున నిలబడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, బొద్దాని నాగరాజు, నెక్కంటి క్రాంతి కుమార్, సికిలే పుష్పకుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నెక్కంటి జగదంబ, సనపల శ్రీనివాసరావు, మల్లుల శ్రీనివాసరావు, కోన గొల్లయ్య, నామన వెంకటేశ్వరరావు,వై.వి.ఆనంద్,జోషి, తిరుమాని కామేశ్వరరావు, ఎం.లక్ష్మీపతి, బొద్దాని కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణకు చర్యలు (1వ పేజీ తరువాయి)

ప్రత్యేక చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సముద్ర వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా సముద్ర జీవులను రక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. గత మాసంలో పెద్ద ఎత్తున తాబేళ్ళు చనిపోయి పెదమైనవాని లంక, చినమైనవానిలంక సముద్ర తీర ప్రాంతానికి కొట్టుకుని రావడం చాలా బాధ కలిగించిందన్నారు. ఈ విషయమైన సంబంధిత అధికారులతో సమావేశమై తాబేళ్ళ సంరక్షణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించడంతోపాటు, తాబేళ్ళు చనిపోవడానికి గల కారణాలను విశ్లేషించేందుకు పోస్టుమార్టం కూడా చేయించడం జరిగిందని, నివేదిక అందాల్సి ఉంటుందన్నారు. తదుపరి చర్యల్లో భాగంగా అటవీశాఖ పర్యవేక్షణలో తాబేళ్ళు వచ్చి గుడ్లు పెట్టే ప్రాంతాలను గుర్తించి నట్టు తెలిపారు. ఒక్కొక్క తాబేలు సుమారు 60 నుండి 150 గుడ్లు పెడుతుందని, కుక్కలు, ఇతర జంతువులు, ఆకతాయిలు నుండి గుడ్లను సంరక్షించేందుకు ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ నుండి ఏప్రిల్ వరకు తాబేళ్ళు గుడ్లు పెట్టే సమయం అని, ఏప్రిల్ అనంతరం గుడ్ల పిల్లలు బయటకు వస్తాయన్నారు. రెండు నెలల కాలంలో ఇంకో 25 వేల గుడ్లు పెట్టే అవకాశం ఉందని, పిల్లలు బయటకు వచ్చిన తర్వాత తిరిగి సముద్రంలో విడిచేందుకు స్కూల్ విద్యార్థులను, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామన్నారు. అనంతరం దర్యరేవు, రాజులుపాలెం ప్రాంతాల్లోని మడ అడవులను బోటులో వెళ్ళి పరిశీలించి మాట్లాడుతూ మడ అడవులను పెరగనివ్వాలని, వాటిని అక్రమంగా నరికితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్థానిక రైతులతో తాబేళ్ళ సంరక్షణ, మడ అడవుల పరిరక్షణపై జిల్లా కలెక్టర్ మాట్లాడి, తగు సూచనలు చేశారు. మడ అడవులు లేకపోవడం వల్లే తీర ప్రాంతం పెద్ద ఎత్తున కోతకుగురి అవుతున్నదనే విషయం తెలిసిందేనని, దీనివలన ముఖ్యంగా నష్టపోయేది తీర ప్రాంత ప్రజలేనన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డాక్టర్ శ్రీ వేద, తహసీల్దార్ రాజరాజేశ్వరి, సర్పంచ్ బడుగు ఏసుబాబు, డివిల్పిఓ, ఎక్సైజ్, పోలీస్, రెవిన్యూ, మెరైన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ విజన్ 2047లో పాల్గొన్న మంత్రి రామానాయుడు

విశాలాంధ్ర - పాలకొల్లు: రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ నగరంలో వాటర్ విజన్ 2047 పేరుతో జాతీయ స్థాయిలో 2రోజుల పాటు జరుగుతున్న,

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో తొలి రోజు, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఇరిగేషన్ మంత్రులతో కలసి ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కలసి పాల్గొన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్, తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో ఇరిగేషన్ సంబంధిత అంశాలపై మంత్రి రామా నాయుడు విపులంగా మాట్లాడారు. ప్రముఖులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

విశాలాంధ్ర- కైకలూరు: మార్చి 1వ తేదీ నుండి 13వ తేదీ వరకు పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు జరుగుతున్న దృష్ట్యా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓ అచ్యుత అంబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పెద్దింట్లమ్మ

దేవస్థానంలో అన్ని శాఖల అధికారులతో రెండవ సమన్వయ సమావేశం నిర్వహించారు. పెద్దింట్లమ్మ ఉత్సవాల గోడపత్రిక లను ఆవిష్కరించారు. అనంతరం సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ జాతర మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రవాణా సౌకర్యాలు కల్పించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచపూడి శ్రీనివాస్,అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల శిక్షణ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎఫ్ ఎల్ ఎం జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోవా లని గణపవరం ఎంఈఓ గొర్రెల బాలయ్య అన్నారు. మంగళవారం

గణపవరం బాలికల హైస్కూల్లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్ఞానజ్యోతి 120 రోజులు అంగన్వాడీ కార్యకర్తల శిక్షణా కార్యక్రమం నేటి నుండి ఆరురోజులు శిక్షణకార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఎన్ ఈ పి -2020, నిపున్ భారత్ -2021, ఎన్ సి ఎఫ్ 2022 లక్ష్యలకు అనుగుణంగా సమర్ధవంతంగా కృషి చేసి నిర్ధారించిన లక్ష్యలను సాధించాలని ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి. తులసి, జి. చంద్రవతి, సిహెచ్ దుర్గా భవాని, డిఆర్ పిలు జివిఎం రాజు, ఎం. పెద్దిరాజు, కె. అపర్ణ, కిషోర్ , ఎం. జోగయ్య పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ కోర్సుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- ఉండి : ఉండి భీమవరం ఐటిఐ కళాశాలలో ఉచిత కంప్యూటర్ కోర్సుకు ఈనెల 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ కోర్స్ 45 రోజులు ఉంటుందన్నారు. పదో తరగతి పాస్ అయిన వారు కూడా ఈ అవకాశం కల్పించామన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి స్టేట్ గవర్నమెంట్ నుండి సర్టిఫికెట్ తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.

నేడు ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించనున్న జర్మన్ ప్రతినిధుల బృందం

విశాలాంధ్ర-ఏలూరు: రైతు సాధికార సంస్థ "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం(ఏపీసీఎన్ఎఫ్)" ద్వారా అమలుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించేందుకు జర్మన్ ప్రతినిధి బృందం బుధవారం ఏలూరు జిల్లాలో పర్యటించ నుంది. నలుగురు సభ్యులతో కూడిన ఈ బృందంలో "ఫౌండేషన్ ఆన్ ఫ్యూచర్ ఫార్మింగ్ " తరపున జాస్పర్ జోర్డాన్, బెనెడిక్ట్ హెర్లిన్, పోర్చుగల్‌కు చెందిన ప్రాజెక్టు ఎర్త్ ప్రతినిధి డియోగో కౌటినో, అటెలియర్ ఫుడ్ సిస్టమ్ చేంజ్ ప్రతినిధి లూకాస్ కేష్లే ఉన్నారు.జర్మన్ బృందం సభ్యులు తమ పర్యటనలో భాగంగా ఏలూరు జిల్లాలో ఏలూరు మండలం వెంకటాపురం గ్రామం, కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామం,ద్వారక తిరుమల మండలం గుండుగొలనుగుంట గ్రామాల్లో పర్యటిస్తారు.ఈ బృందం జిల్లాలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న ఏ.టి.ఎం(ఎనీ టైమ్ మనీ),ఏ గ్రేడ్ మోడల్స్ తో పాటు పీ ఎం డీ ఎస్(ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్),ఆర్ డీ ఎస్(రబీ డ్రై సోయింగ్) తదితరాల పంట పొలాలను సందర్శించి సాగు విధానాలను తెలుసుకుంటారు.

విలేఖరిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : విలేకరిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరుతూ స్థానిక అధికారులకు విలేకరులు మంగళవారం వినతి పత్రం అంద జేశారు. వివిధ పత్రిక ప్రతినిధులు కలిసి తహశీల్దార్

డివి సత్యనారాయణ, ఎస్సై కె.వి రామారావులకు మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ దాడి చేసి చంపుతానని బెదిరించడాన్ని వివరిం చారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విలేకరిని అసభ్యక రంగా తిట్టడం చంపుతానని బెదిరించడం ఏమాత్రం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే విలేకరులపై దాడి చాలా అమానుషమని దాడి చేసిన వేణుగోపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బడేటి

విశాలాంధ్రప్రతినిధి -ఏలూరు : అధికారం చేపట్టిన అనతికాలం లోనే రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గంలోని సమస్యలను పరిష్క రించేందుకు మెరుగైన పాలనతో కృషిచేస్తున్నారు. ఇదేక్రమంలో మంగళవారం కూడా ఏలూరులోని

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులు అందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. ఆయా సమస్యలకు సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇదే సందర్భంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాద పూర్వకంగా కలిసి తన కుమారుడు వెంకట్ వివాహ ఆహ్వాన పత్రికను అందించారు.

వివాహ మహోత్సవానికి తప్పకుండా రావాలని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతానికి భిన్నంగా అధికారం చేపట్టిన అనతికాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, నెరుసు గంగరాజు, నాయుడు సోము, చిరంజీవి, త్రిపర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ, వేతన భద్రత కల్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సమస్యల పరిష్కారం కోరుతూ దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల నిర్వహణ మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కంపెనీ/ ఏజెన్సీ లకు అప్పగించే ఆలోచన విరమిం చాలన్నారు. అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను క్రమబద్ధీకరిం చాలని, పర్మినెంట్ కార్మికు లకు గత మూడు సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సరెండర్ లీవ్‌లో ఎన్కామ్మెంట్, 3 డిఏలు సత్వరం విడుదల చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపునకు గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వా లన్నారు. జనాభా ప్రతిపాదికన కార్మికులను పెంచాలన్నారు. ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు గుర్తింప చేయాలని కోరారు. సంవత్సర కాలంగా అపరిష్కృతంగా ఉన్న , మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించా లని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు నగర యూనియన్ సభ్యులు దొడ్డికార్ల నాగబాబు, యలగాడ శివకుమార్, దుర్గారావు, మరియదాసు, ప్రసాద్, నాగబాబు, కిషోర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆప్కాస్ రద్దుపై ఏర్పడిన అనిశ్చితిని ప్రభుత్వం తొలగించాలి

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం : రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, కాంట్రాక్ట్, ఉద్యోగ, కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సమస్యలు పరిష్కారం కొరకు దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జంగారెడ్డి గూడెం మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ వర్కర్స్ యూని యన్ ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్ మాట్లా డుతూ ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వంలోని పలు కీలక శాఖల్లో పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత వేతన భద్రత లేని కారణంగా ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని ఆయన కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 17వ తేదీ నుండి మార్చి మూడో తేదీ వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి మార్చి ఆరవ తేదీన విజయవాడ నగరంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచే వసంతరావు, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకటరావు పారిశుద్ధ్య విభాగం కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కార్యదర్శి నిమ్మల సుబ్బారావు, కొత్తూరి ఏమిలేశ్వరావు, కలపాల చంటియ్య, అయినాల ముత్యాలరావు, దోసూరు నాగరాజు, కొత్తూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వానిదే

మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర- ముసునూరు: పలు అనారోగ్య కారణాల చేత గతంలో చికిత్స పొందిన, పొందుతున్న ప్రతి పేదవాడి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ముసు నూరు పర్యటనలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన పదిమంది బాధిత కుటుంబాలకు మంత్రి చొరవతో హాస్పిటల్‌లో చికిత్స పొందిన మెడికల్ బిల్లులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సుమారు రూ.6లక్షల విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు గంటా మురళి, తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. మండ లంలో అచ్యుతా పురం, పొంగు టూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. చెన్నకేశవులు మాట్లా డుతూ రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్యను పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, ఈ సంఖ్య ఆధారంగా కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు

అమలు చేస్తున్న, సంక్షేమ పథకాలను అన్వయిస్తున్నట్లు రైతులకు తెలిపారు. మొక్కజొన్న,పొగాకు పంటలను పరిశీలించి కత్తెర పురుగు గుర్తించి, నివారణకు స్పైనోసాడ్ అనే మందును పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో కుంతలగూడెం గ్రామంలో మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలపై ట్రాక్టర్ దూసుకు వెళ్లడంతో గ్రామానికి చెందిన అల్లె భాగ్యవతి అనే మహిళ మృతి చెందారు. మృతి చెందిన భాగ్యవతి తో పాటు అదే గ్రామానికి చెందిన బానుపోయిన పోసమ్మకు కూడా తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరితో పాటు కూలి పనులు నిర్వహిస్తున్న చాపల ఇమెలియా, రాపాక నాగమణి లకు కూడా గాయాలు కావడంతో కొయ్యలగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఇంచార్జ్ ఎంపీడీఓ కె. శ్రీనివాసరావు , ఏపీవో నాగేశ్వరరావు సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం రావడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, **KONISETTI RAJESH, S/o. Konisetti Vishnu Murthy,** D.NO: 12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. I have changed my name from **KONISEETI RAJESH, S/O KONISEETI VISHNU (Old name) to KONISETTI RAJESH (New name)** henceforth I am being called **KONISETTI RAJESH, S/o Konisetti Vishnu Murthy,** for all purposes.

CHANGE OF NAME

I, **KONISETTI MEENAMBIKA SUCHITHRA, W/o. Konisetti Rajesh,** D.NO:12-40,Gajulavari street,GANAPAVARAM,W.G.Dt, AP. I have changed my name from **KONISEETI MEENAMBIKA SUCHITHRA, W/o. KONISEETI RAJESH (Old name) to KONISETTI MEENAMBIKA SUCHITHRA, (New name)** henceforth Iam being called **KONISETTI MEENAMBIKA SUCHITHRA, W/o. Konisetti Rajesh** for all purposes.

CHANGE OF NAME

I, **KONISETTI BHARATHI, W/o. Konisetti Vishnu Murthy,** D.NO:12-40, Gajulavari Street, GANAPAVARAM, W.G.Dt, AP. I have changed my name from **KONISEETI BHARATHI, W/o. KONISEETI VISHNU (Old name) to KONISETTI BHARATHI (New name)** henceforth I am being called **KONISETTI VISHNU BHARATHI, W/o. Konisetti Vishnu Murty** for all purposes.

CHANGE OF NAME

I, **KONISETTI VISHNU MURTY, S/o. Konisetti Veerra Raju,** D.NO:12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. I have changed my name from **KONISEETI VISHNU, S/o. KONISEETI VEERRA RAJU (Old name) to KONISETTI VISHNU MURTY (New name)** henceforth Iam being called **KONISETTI VISHNU MURTY, S/o. Konisetti Veerra Raju,** for all purposes.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)} స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు :1) మెస్సర్స్ పవన్ పుత్ర ప్రాజెక్ట్స్, 2) శ్రీ మసేను వెంకన్న పప్పుల, తండ్రి: సత్యనారాయణ, 3) మెస్సర్స్ భారతి టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మా కాకినాడ బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,98,46,064/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 29.04.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.13-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.29.04.2024** నాటికి **రూ. 2,98,46,064/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 1 వద్ద 329 చ॥గ॥ లేదా 276.36 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 61.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 64.09 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.02 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 47 అడుగులు, ప్లాట్ నెం.2 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 2 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 2 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 33.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.1 కు చెందిన స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.3 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 3 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 3 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 33.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.2 లో స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.4 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 4 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 4 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 33.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.3 లో స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.5 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 5 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 5 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 33.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.4 లో స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.6 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 6 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 6 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 33.00 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.5 లో స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.7 లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 7 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 7 వద్ద 172 చ॥గ॥ లేదా 144.48 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 34.06 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 34.06 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 47.00 అడుగులు, ప్లాట్ నెం.6 లో స్థలము, **దక్షిణం**: 47.00 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లో 33 అడుగులు వెడల్పు రోడ్డు.. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 8 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 11 వద్ద 325 చ॥గ॥ లేదా 273 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 36.06 అడుగులు: ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర**: 36.06 అడుగులు, లే అవుట్ ప్లాట్‌లలో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం**: 80.00 అడుగులు, ప్లాట్ నెం.10 లో స్థలము, **దక్షిణం**: 80.00 అడుగులు, ప్లాట్ నెం.12లో స్థలము. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 9 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 33 వద్ద 183 చ॥గ॥ లేదా 153.72 చ.మీ.** సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 50.00 అడుగులు: ప్లాట్ నెం. 32లో స్థలము, **పడమర**: 50.00 అడుగులు, ప్లాట్ నెం. 34లో స్థలము, **ఉత్తరం**: 30.00 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 10 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 34 వద్ద 183 చ॥గ॥ లేదా 153.72** చ.మీ. సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 50.00 అడుగులు: ప్లాట్ నెం. 33 లో స్థలము, **పడమర**: 50.00 అడుగులు, ప్లాట్ నెం. 35 లో స్థలము, **ఉత్తరం**: 33.00 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 11 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 35 వద్ద 183 చ॥గ॥ లేదా 153.72** చ.మీ. సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 50.00 అడుగులు: ప్లాట్ నెం. 34 లో స్థలము, **పడమర**: 50.00 అడుగులు, ప్లాట్ నెం. 36 లో స్థలము, **ఉత్తరం**: 33.00 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 12 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 36 వద్ద 183 చ॥గ॥ లేదా 153.72** చ.మీ. సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 50.00 అడుగులు: ప్లాట్ నెం. 35 లో స్థలము, **పడమర**: 50.00 అడుగులు, ప్లాట్ నెం. 37 లో స్థలము, **ఉత్తరం**: 33.00 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ఆస్తి 13 (సేల్ డీడ్ నెం. 747/2017, తేది: 22.03.2017) : నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 37 వద్ద 183 చ॥గ॥ లేదా 153.72** చ.మీ. సర్వే నెం. 402/1బి, 393, 398/4 ప్రణాళిక ప్రకారం డిటిసిపి కాకినాడ ఆమోదించింది. సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013 ధృవీకరించబడింది టిఎల్‌పి నెం.37/2014 ఆర్, వేట్లపాలెం గ్రామం మరియు గ్రామపంచాయితీ వద్ద, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, సామర్లకోటమండలం, కాకినాడ జిల్లాకు సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు**: 50.00 అడుగులు: ప్లాట్ నెం. 36 లో స్థలము, **పడమర**: 50.00 అడుగులు, ప్లాట్ నెం. 38 లో స్థలము, **ఉత్తరం**: 33.00 అడుగులు, ఇతరులకు చెందిన ఇల్లు, **దక్షిణం**: 33.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన వాటితో.

ప్రదేశం: కాకినాడ, తేది:12.02.2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

సమన్వయంతో ఉత్సవాలు

విశాలాంధ్ర-ముసునూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని బలేరామలింగేశ్వరస్వామి మహాశివ రాత్రి ఉత్సవాలను అన్నిశాఖల అధికా రులు సమన్వ యంతో పకడ్బం దీగా నిర్వహించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం ముసు నూరు మండలం బలివే గ్రామంలో వేంచేసివున్న బలేరామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో వివిధ శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా దైవదర్శనం కల్పించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. రూ.100లు, రూ.25/లు, ఉచిత దర్శనానికి ప్రత్యేకమైన క్యూలైన్ల ద్వారా దర్శన మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్నానఘట్టాల వద్ద జల్లుస్నానాలు ఏర్పాటు, పిండప్రధానాలు ప్రత్యేకమైన ప్రదేశంలో ఏర్పాటు,మహిళలకు ప్రత్యేకమైన బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు,ఘాట్ల వద్ద,దేవస్థానంలోను, పరిసర ప్రాంతాల్లోను ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఘాట్ల వద్ద స్నానాలు ఆచరించే భక్తులకు భద్రత ఏర్పాట్లో భాగంగా గజఈతగాళ్ల పర్యవేక్షణ ఉండాలని, స్నానఘట్టాల వద్ద దేవస్థానంవద్ద, ఆర్ టిసి బస్సులు నిలుపు స్థలం వద్ద, హెల్ప్‌డెస్క్ లు ఏర్పాటు చేయాలని దేవాలయంలోకి ప్రవేశించే మార్గం, వెలుపలికి వచ్చే మార్గం గుండా తప్పనిసరిగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్,ఏలూరు జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనరు సిహెచ్ రంగారావు, దేవస్థానం ఈవో పామర్తి సీతారామయ్య, తహశీల్దారు కె. రాజ్ కుమార్, యంపిడివో జి. రాణి, ఎస్సై ఎం.చిరంజీవి, సిఐ రామకృష్ణ, డిఎల్ పివో సుందరి,పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ షకీలా ఇవాంజలిన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)} స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు :1) మెస్సర్స్ పవన్ పుత్ర ప్రాజెక్ట్స్, 2) శ్రీ మసేను వెంకన్న పప్పుల, తండ్రి: సత్యనారాయణ, 3) మెస్సర్స్ భారతి టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మా కాకినాడ బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,98,46,064/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 29.04.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.29.04.2024** నాటికి **రూ. 2,98,46,064/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1 (సేల్ డీడ్ నెం. 2950/2016, తేది: 21.03.2016 : 1200 చ.గ. లలో 447 చ.గ.ల వరకు భూమి యొక్క ఆ ముక్క పార్శిల్ మిడిల్ పార్ట్ వద్ద పట్టా నెం. 11/2514 లో డోర్ నెం. 13-2-40/2, టి.ఎస్.నెం. 1457, 1458 వార్డు నెం. 14, బ్లాక్ నెం.13 అసెస్‌మెంట్ నెం. 1060004270, రాఘవేంద్ర స్వామి గుడి దగ్గర, పల్లంరాజు ఇంటి దగ్గర, లచ్చిరాజు వారి వీధి, కాకినాడ, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ జిల్లాకు సరిహద్దు మరియు కొలతలు: **తూర్పు**: 41'6": పబ్లిక్ వీధి (లచ్చిరాజు వారి వీధి), **పడమర**: 24'6": ఐనాల రంగా బ్రహ్మానందరావు నాయుడుకు చెందిన ఆస్తి, **ఉత్తరం**: 120'0": ముల ుకుట్ల గణేష్ శంకర్ రాయ్)లేటు)కు చెందిన ఆస్తి, **దక్షిణం**: 120'0": మునుకుట్ల ఐశ్వర్య సూర్యనారాయణ (లేటు) కు చెందిన ఆస్తి. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవాటితో.

ఆస్తి 1 (సేల్ డీడ్ నెం. 2952/2016, తేది: 24.03.2016 : 1200 చ.గ. లలో 447 చ.గ.ల వరకు భూమి యొక్క ఆ ముక్క పార్శిల్ మిడిల్ పార్ట్ వద్ద పట్టా నెం. 11/2514 లో డోర్ నెం. 13-2-40/2, టి.ఎస్.నెం. 1457, 1458 వార్డు నెం. 14, బ్లాక్ నెం.13 అసెస్‌మెంట్ నెం. 1060004270, రాఘవేంద్ర స్వామి గుడి దగ్గర, పల్లంరాజు ఇంటి దగ్గర, లచ్చిరాజు వారి వీధి, కాకినాడ, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ జిల్లాకు సరిహద్దు మరియు కొలతలు: **తూర్పు**: 33'6": పబ్లిక్ వీధి (లచ్చిరాజు వారి వీధి), **పడమర**: 33'6": ఐనాల రంగా బ్రహ్మానందరావు నాయుడుకు చెందిన ఆస్తి, **ఉత్తరం**: 120'0": ఎం.పి. పల్లంరాజుకు చెందిన కాంపౌండు గోడ, **దక్షిణం**: 120'0": ములుకుట్ల వెంకట రామ సోమయాజులుకు చెందిన ఆస్తి. సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవాటితో.

ప్రదేశం: కాకినాడ
తేది:12.02.2025

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర – సీతానగరం: కూటమి తరపున ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్న రాజశేఖర్‌ను గెలిపించాలని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, రుడా ఛైర్మెన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మంగళవారం మండలంలో రఘుదేవపురం, వెదుళ్ళపల్లి గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన శ్రీ పేరా బత్తుల రాజశేఖర్‌ను మొదట ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించమని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాజన గరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిశీలకులైన మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఎంవివి ప్రసాద్ (రాష్ట్ర కార్యదర్శి), రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు కొత్తపల్లి ఆశిష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా హరికృష్ణ పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గన్నమని హరికృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళారం తన స్వగ్రామం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలం నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి గన్నమని హరికృష్ణకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం గన్ననని హరికృష్ణ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేకును కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందజేశారు మండలంలోని కృష్ణం పాలెంలో గల అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు, భోజనాలు ఆ సమస్త చైల్డ్ పర్సన్ గుదే శ్యామలాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా సమస్త చైల్డ్ పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవరపల్లిలోని జై కిసాన్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు భోజనాలు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అంద్రు అనిల్, టిడిపి నాయకులు యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి రామారావు, దొనెల్లి గంగాధర్, కూసుపూడి చక్రవర్తి, కుసులూరి శ్రీనివాసరావు, మానవత స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, సింహాద్రి రామకృష్ణ, ముళ్ళపూడి సత్యనారా యణ, ఎలమటి అక్కిరాజు, నందిగం శ్రీధర్, వాసు, పి నవీన్, కోటారు ధ్రువ కాంత్, బిక్కిన నాగరాజు, ఆచంట శేషారావు, చిలక రాజేష్, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు నాయుడు, దుర్గాప్రసాద్, సూరిశెట్టి బాలు, కోటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు

చిన్నారుల్లో జ్ఞానజ్యోతిని వెలిగిద్దాం

విశాలాంధ్ర – ఆలమూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి జ్ఞానమనే జ్యోతిని వెలిగించడం ద్వారా భావి భారతంలో అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దుదామని ఎంపిడిఓ ఏ రాజు అన్నారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారులు భమిడిపాటి అప్పాజీ, ఎస్వీ సుబ్బరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో శిక్షణ పొందిన ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులు టీవీఎస్వి నాగలక్ష్మి, వై అరుంధతి తదితరులు మండలంలోని 76 కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య ఆరంభ దశ విద్యా విధానం ఆవశ్యకతను వివరించారు. చిన్నారులకు బాల్య దశ నుంచే అల్లారు ముద్దుగా పెంచి చక్కని విద్యను భోధించే అవకాశం అంగన్వాడీలకు దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులు ఎంవీవీ రామరాజు, ఏ వెంకటేశ్వరరావు, ఎం వీర్రాజు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు జ్ఞానజ్యోతి పై శిక్షణ

విశాలాంధ్ర – జగ్గంపేట : నూతన విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా అంగన్వాడీ కార్యకర్తలకు 6 రోజులు ఇచ్చే జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎంఈఓ ఆర్ స్వామి అధ్యక్షత వహించగా ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ హాజరై మాట్లాడుతూ జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలోని గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టివిఎస్ రంగారావు, డిఆర్పి కె శ్రీనివాస్, కె సూర్యనారాయణ, సత్యనారాయణ, సూపర్వైజర్ సునీత, అమ్మాజీ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు

విశాలాంధ్ర – అనపర్తి : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆరికరేవుల, మెల్లూరు గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించినట్టు బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని, రెడ్డి శ్రీనివాసరావు, చవ్వాకుల బాబు, సతీష్, వికాస్, ముమ్మిడి వీర్రాఘవులు, దుళ్ళ నాగబాబు, బదిరెడ్డి శీను, ఇంకా పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

'ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్'పై అవగాహన

విశాలాంధ్ర – కాకినాడ రూరల్ : రమణయ్యపేట వద్ద ఉన్న సత్యా దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఏ సభ్యులచే తల్లిదండ్రులకు ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్, ఆటిసమ్‌పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆస్పెర్గర్ సిండ్రోమ్‌ను ఇప్పుడు ఒక ఆటిస్టిక్ రుగ్మతగా సూచించారని, ఈ సిండ్రోమ్ ఉన్నవారు ముఖ కవళికలు, శరీర భంగిమలు , సంజ్ఞలు వంటి బహుళ అశాబ్దిక ప్రవర్తనల గుర్తించడంలో బలహీనంగా ఉంటారని, ఆనందం లేదా విజయాలను ఇతరులతో పంచుకోవడానికి కోరిక లేకపోవడం. ఉదాహరణకు, ఆసక్తి వున్న వస్తువులను తీసుకురావడం లేదా ఎత్తి చూపకపోవడం లక్షణాలు అని తెలిపారు. ఈ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులకు వైద్య చికిత్సలో ఎక్కువ భాగం మానసిక వైద్య నిపుణులచే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (CBT) చేయించవచ్చని ఇది మెదడు యొక్క నైపుణ్యాలను పెంచుతూ ఆందోళనను తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిడిహెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి, డా పద్మావతి, డా నాగేంద్ర తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర – కాకినాడ : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ AITUC అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అదనపు కమిషనర్‌కి మున్సిపల్ పారిశుధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సన్నద్ధ కావాలని పిలుపునిచ్చారు. మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశు ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కుఅప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొబ్బిలి ఈశ్వర రావు, బంగారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పూతరేకులు తయారీ కేంద్రాలపై దాడులు

విశాలాంధ్ర – ఆత్రేయపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకుల తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 150 కేజీల నకిలీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పూతరేకుల తయారీలో కొద్దికాలంగా నకిలీ నెయ్యి ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారులు దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం కాలువరేవు పెట్రోల్ బంక్ పక్కన షణ్ముఖా డిస్పోజబుల్స్ జనరల్ స్టోర్స్ యాజమాని పచ్చిపులుసు నాగరాజు, గుప్తాల మూసి ఉన్న షాపును తెరిపించి నూట యాభై కేజీల లూజ్ నెయ్యి స్వాధీనం చేసుకొని పరీక్షలకు పంపిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. కొన్ని షాపుల్లో దాడులు జరుగుతున్న విషయం తెలుసుకొని మరికొన్ని షాపుల యజమానులు తమ షాపులను మూసివేశారు.

అంగన్వాడీలకు జ్ఞానజ్యోతిపై శిక్షణ

విశాలాంధ్ర – మామిడికుదురు : మామిడికుదురు హైస్కూల్‌లో ఎడ్యుకేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సుపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమంను మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారా యణ మంగళవారం ప్రారంభించారు. మండల పరిధిలో 72 అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతా యన్నారు. జ్ఞానజ్యోతి శిక్షణ వారికి పునాదిలాం టిదన్నారు. అభ్యాసనను బలోపేతం చేయటం, పిల్లలు ఆటలు, పాటలు ద్వారా అభ్యాసన చేయడం, తల్లితండ్రులకు సమాజం భాగస్వా మ్యం, తదితర అంశాలపై కోర్సు డైరెక్టర్ సిహెచ్ నిరంజని అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో ఎంఈవో-2 ఎం వెంకన్నబాబు, వెన్యూ ఇంచార్జ్ టి వెంకటేశ్వరరావు, పల్లంరాజు, ఎం మునేశ్వ రరావు, పి విజయలత, బి అన్నపూర్ణ, ఎన్ సుబ్బలక్ష్మిలు డిఆర్పిలుగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు.

దొంగ సాధువును నమ్మకండి : ఎస్సై

విశాలాంధ్ర – పెద్దాపురం : ఆధ్యాత్మికతను అడ్డుపెట్టుకుని తమను ఆశీర్వాదిస్తానంటూ నిలువు దోపిడి చేస్తున్న దొంగ సాధువును ప్రజలెవ్వరూ నమ్మ వద్దని పెద్దాపురం ఎస్ఐ మౌనిక తెలిపారు. మంగళవారం ఆమె దొంగ సాధువు ఓ దుకాణంలో సీసీ కెమెరాలో బంధించిన ఫోటోలను ఆమె స్థానిక విలేకర్లకు విడుదల చేశారు. భక్తి భావంతో ఉన్న వాళ్ళని ఆశీర్వదిస్తానని చెప్పి వాళ్ళ వద్ద ఎంత డబ్బులు ఉంటే దోచుకెళ్తున్నారని ఫిర్యాదులు అందాయన్నారు. అటువంటి తప్పుడు సాధువును ఎవరూ నమ్మి ఒద్దని ఎస్ఐ మౌనిక తెలిపారు. ఈ వ్యక్తి ఎవరికైనా కనబడితే సమాచారం అందించాలని ఆమె కోరారు.

కూటమి అభ్యర్థి పేరాబత్తులను గెలిపించండి

విశాలాంధ్ర – తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పరిధిలోని అన్ని ప్రయివేటు పాఠశాలలు మరియు కళాశాలల్లో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా తాళ్ళరేవు మండల కూటమి నాయకులతో కలిసి పేరాబత్తుల సత్యవాణి ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు తన భర్త రాజశేఖరంకి చేయవలసిందిగా అభ్యర్థించారు. వివేకానంద, శరణ్య, షైడ, కోరంగి ఫార్మసీ, బాలభారతి, సూసన్, కేరళ, రవి డిగ్రీ మరియు జూనియర్, శ్రీప్రకాష్, శ్రీ చైతన్య, శ్రీ వాణి, విజ్ఞాన్, శ్రీ నలంద, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తదితర స్కూల్లో ప్రచారం నిర్వహించారు. తెలుగు మహిళల వెంటపల్లి ఉమామహేశ్వరి, పి కృష్ణవేణి, మహిళల జయలక్ష్మి, అంబటి రమణి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి బాబి, మందాల గంగ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సర్వే పరిశీలన

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని గోరింట గ్రామంలో జరుగుతున్న ఎన్సీడిసిడి, ఆర్బిఎస్కే వైద్య సర్వే ప్రక్రియను మంగళవారం జిల్లా వైద్యశాఖాధికారి (డిఎంఅండాచ్ఓ)నరసింహనాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్లు పరిశీలించారు. పులిమేరు పీహెచ్సీ వైద్యులు శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిఎంఅండ్ హెచ్ నరసింహనాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆరోగ్య పరీక్షల సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. పులిమేరు పీహెచ్సీ పరిధిలోని 10 గ్రామాల్లో డయాబెటిక్, హైపర్ టెన్షన్, క్యాన్సర్పై ఇంటింటా సర్వే 30 శాతం పూర్తి అయ్యిందన్నారు. 35 అంగన్వాడీ కేంద్రాల్లో నూరుశాతం వైద్య పరీక్షల సర్వేను పూర్తి చేసినందుకు పీహెచ్సీ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్యాధికారి దీపిక. మెడికల్ సిబ్బంది ప్రభాకర్, సురేష్, ఎఎన్ఎం, ఆశ పాల్గొన్నారు.

పేరాబత్తుల రాజశేఖర్‌కు ఓటు వేయండి

విశాలాంధ్ర-దేవరపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో మంగళవారం గ్రామంలో ఎంపీపీ స్కూల్స్కూల్, ఎంపీపీ మెయిన్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్, సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగులను కలిసి కూటమి అభ్యర్థికి పేరా బత్తుల రాజశేఖర్‌కు ఓటు వేయాలన్నారు.రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి కొయ్యలమూడి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు పరిశీలన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం లోని చిన్నాయగూడెం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మంగళవారం పరిశీలించారు. సర్వే జరుగుతున్న పొలంలో సర్వేర్లు రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వే జరిగే గ్రామాల్లో రైతులకు ముందుగా మూడు రోజులు నోటీసులు అందించాలని లేదా సెల్ ఫోన్ ద్వారా మెసేజ్లు అందించడం సర్వే రోజు పొలంలో ఆ రైతు ఉండేలాగా చూసుకోవాలని ఆయన సర్వేలను ఆదేశించారు. ఈ సర్వే చేసేటప్పుడు గుర్తులు పెట్టుకోవాలన్నారు. జిల్లాలో రి సర్వే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని గతం రి సర్వేలో లోపాలు ఉండటంతో రైతులు ఫిర్యాదు చేసి ఉన్నారు అన్నారు. ప్రభుత్వం రీ సర్వేను మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఎస్వో ప్రకారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శని ఆదివారాల్లో గ్రామాల్లో జెండాతో ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు పొలంలో జరుగుతున్న సర్వే పనులను రైతులతో ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం రాజలక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు ఐ ఓ ఎస్ టి వెంకటేశ్వరరావు, విఆర్ఓ పద్మ, మండల సర్వే దిల్లేష్, సర్వేర్ భార్గవి వీఆర్వోలు పండు, బాబు భాష, రైతులు సుంకవల్లి వీర వెంకట సత్యవర ప్రసాద్, పెనమనేని సత్యనారాయ, చిలక రాజేష్ కరటూరి శరత్. సుంకవెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

పేరాబత్తులను గెలిపించండి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : నియోజకవర్గంలోని ఇంద్రపాలెం, గంగనాపల్లి, కొవ్వాడ గ్రామాల్లో మంగళవారం జిల్లా పరిషత్ హైస్కూల్, యూపీ స్కూల్స్, పంచాయతీ, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు మొదలగు ప్రభుత్వ కార్యాలయాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, టీడీపీ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సమాజ అభివృద్ధికి, విద్యావృద్ధికి, ఉపాధ్యాయుల హక్కులకు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసే శక్తి కూటమి అభ్యర్థి అని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా న్యాయమైన విధానాలను అమలు చేసేందుకు, ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించడం పట్టభద్రుల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మాసమేను గంగయ్య, మాసమేను శ్రీరాములు, దమ్మనూక రాజు, గీసాల వెంకటేశ్వరరావు, మల్లంపల్లి నారాయణ, స్వర్ణ రామారావు, గోరింట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్ బాబుకు సత్కారం

విశాలాంధ్ర - అమలాపురం : విశాఖ స్టీల్ ప్లాంట్లో 42 సంవత్సరాలు పనిచేసి ఎజిఎమ్‌గా పదవి విరమణ చేసిన పొలమూరి రమేష్ బాబుకి అమలాపురం మండలం సాకుర్రు గ్రామంలో ఎల్ఐసి మాజీ చీఫ్ మేనేజర్ పి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఆనం దరావు మాట్లాడుతూ చాలా మంది ఉద్యోగస్థులు పట్టణాలకే పరిమితమైపోతున్న తరుణంలో స్వగ్రామంలో ఈ కార్యక్రమం చేసుకుంటున్నందుకు రమేష్ బాబుని అభినందించారు. రమేష్ బాబు భారతి దంప తులను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి చంద్రమౌళి, మాజీ ఎమ్‌పిపి బొర్రా ఈశ్వరరావు, పొలమూరి నీనా పద్మజ ధర్మపాల్, మాజీ జెడ్‌పిటిసి అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జి, మాజీ లిడ్ కాప్ డైరెక్టర్ మోకాటి నాగేశ్వరరావు, కెనరా బ్యాంక్ మాజీ చీఫ్ మేనేజర్ ఎమ్ వినాయక రావు, ఎల్ఐసి మేనేజర్ ఎం బాబ్జి, ఎంపీటీసీ పొలమూరి బాలకృష్ణ తదితరులు సన్మానించారు

'తెలుగు వ్యాకరణం' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం తెలుగు విద్యార్థులకు తెలుగు వ్యాకరణంపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం చెందిన ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ తెలుగు లెక్చరర్ తెలుగు సబ్జెక్టు నిపుణులు, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి రూపొందించిన పుస్తకాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమశేఖరరావు అమలాపురంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోతన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహా మూర్తి నాలుగు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యానికి తెలుగు భాషకు నిరంతరం సేవలు చేస్తున్నారని, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తెలుగు విద్యార్థులకు ఉపయోగపడే తెలుగు వ్యాకరణ పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నరసింహమూర్తిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. నరసింహమూర్తి మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు విద్యార్థులకు సందులు, సమాసాలు, పద్యాలు, పద్య భావాలు, పద దోషాలు, ఏకవాక్య పదరూప సమాధానాలు ఇందులో రూపొందించడం జరిగిందన్నారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 86/2024

Between:

మామిడి వెంకటరావు, S/o. వీరన్న, వయస్సు 50, బిజినెస్, R/o. డో.నెం. 6-453, అరవింద నగర్, మోరంపూడి, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా. -వాది

AND

అకాశపు పద్మావతి @ పద్మ, W/o. సత్తిబాబు, వయస్సు 44, పద్మ స్వీట్ స్టాల్, బొమ్మూరు సెంటర్, రాజవోలు రోడ్డు, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా. -ప్రతివాది

పై నంబరు దావా/ పిటిషన్‌లో I.A. No. 256/2024 ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **28-2-2025వ సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావా/పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావా/ పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.రామరాజు**
14-2-2025 అడ్వకేట్, రాజమండ్రి

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)}

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీత : మెస్సర్స్ గోదావరి మైన్స్ అండ్ మినరల్స్** వారు మా కాకినాడ **బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,32,07,441/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై రెండు లక్షల ఏడు వేల నాలుగు వందల నలభై ఒక రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా **ఇండియన్ బ్యాంక్** వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 22.04.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 12-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది. 22.04.2024** నాటికి **రూ. 2,32,07,441/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై రెండు లక్షల ఏడు వేల నాలుగు వందల నలభై ఒక రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీల పై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

వేట్లపాలెం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సామర్లకోట మండలం,ఎస్ఆర్ఓ సామర్లకోట, కాకినాడ జిల్లా, పాత సర్వే నెం. 401/1, సవరించిన సర్వే నెం. 401/1ఎ, 401/1సి, 401/1బి/2 లో మూడు అంశాల భాగం అన్నింటికి య 2.52 సెంట్లు లేదా 1.020 హెక్టార్ల భూమికి సరిహద్దులు మరియు కొలతలు:

ఐటెం నెం.1: సర్వే నెం. 401/1 లో య 2.31 సెంట్ల తూర్పు భాగం యొక్క య 1.31 సెంట్లు: తూర్పు: ఈ సంఖ్య ఐటెం నెం.3 లో భూమి, **పడమర:** ఈ సంఖ్య ఐటెం నెం. 2లో భూమి, **ఉత్తరం:** ఈ సంఖ్య ఐటెం నెం. 3 లో భూమి, **దక్షిణం:** జొన్నాడ ప్రభాకర్ సీతారామారావు భూమి.

ఐటెం నెం.2: సర్వే నెం. 401/1సి లో య 2.31 సెంట్ల పడమర భాగం యొక్క య 1.00 సెంట్లు: తూర్పు: ఈ సంఖ్య ఐటెం నెం.1 లో భూమి, **పడమర:** బిక్కిన విశ్వనాథం భూమి, **ఉత్తరం:** ఈ సంఖ్య ఐటెం నెం. 3 లో భూమి, **దక్షిణం:** జొన్నాడ ప్రభాకర్ సీతారామారావు భూమి.

ఐటెం నెం.3: సర్వే నెం. 401/1బి/2 లో య 2.31 సెంట్ల యొక్క య 0.21 సెంట్లు: తూర్పు: రోడ్డు, **పడమర:** కొరిపెల్ల వెంకట నాగ సరస్వతి భూమి, **ఉత్తరం:** జొన్నా ప్రభాకర్ సీతారామారవు భూమి, **దక్షిణం:** ఈ సంఖ్య ఐటెం నెం.3లో భూమి.

పైన పేర్కొన్న మూడు వస్తువుల సరిహద్దులలో మొత్తం పరిధి య 2.52 సెంట్లు లేదా 1.020 హెక్టార్ల (12196.80.80 చ.గ.లు) భూమిని సాధారణ మార్గాలు కలిగి ఉంది, అన్ని సౌలభ్యం హక్కులు మొదలైనవి.

ప్రదేశం: కాకినాడ **సం/- అధీకృత అధికారి,**
తేది: 12.02.2025 ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)}

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు : శ్రీ పప్పుల గవర్రాజు, తండ్రి: పప్పుల సత్యనారాయణ** వారు **మా కాకినాడ బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,14,43,242/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా **ఇండియన్ బ్యాంక్** వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 08.04.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 12-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.07.04.2024** నాటికి **రూ. 2,14,43,242/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీల పై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

2 రెసిడెన్షియల్ ఖాళీ స్థలములు, ప్లాట్ నెం. 77 మరియు ప్లాట్ నెం. 78 నందు గల 700 చ.గ.లు లేదా585.28 చ.మీ., కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రీ, రమణయ్యపేట గ్రామ పంచాయతీ, రమణయ్యపేట గ్రామం, సర్వే నెం.15 మరియు సర్వే నెం.18, ఎల్‌పి నెం. 631/85 నకు సరిహద్దులు:

ఐటెం 1: ప్లాట్ నెం.77 నందుగల 350 చ.గ.లు లేదా 292.64 చ.మీ.లకు హద్దులు: తూర్పు: 45 అడుగులు లేదా 13.72 మీ ప్లాట్ నెం.86 లోని స్థలము, **పడమర:** 45 అడుగులు లేదా 13.72 మీ, 60 అడుగుల వెడల్పు రహదారి, **ఉత్తరం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.78 లో ఐటెంనెం.2 స్థలము, **దక్షిణం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.76 స్థలము. **ఐటెం 2: ప్లాట్ నెం.78 నందుగల 350 చ.గ.లు లేదా 292.64 చ.మీ.లకు హద్దులు: తూర్పు:** 45 అడుగులు లేదా 13.72 మీ ప్లాట్ నెం.85 లోని స్థలము, **పడమర:** 45 అడుగులు లేదా 13.72 మీ, 60 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.79 లో స్థలము, **దక్షిణం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.77 లోని ఐటెం నెం.1 స్థలము.

పైన పేర్కొన్నసరిహద్దులు 1 మరియు 2 స్థలము 700 చ.గ.లు లేదా 585.28 చ.మీ. వరకు అన్ని సాధారణ మార్గాలు నీటి వనరులు మరియు సౌలభ్యం హక్కులు మొదలైనవి.

ప్రదేశం: కాకినాడ **సం/- అధీకృత అధికారి,**
తేది: 12.02.2025 ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

స్వచ్ఛంద సంస్థలకు సాగర్ తీరం పరిశుభ్రత

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వారి ఆదేశాలు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నెల రోజుల పాటు సాగర్ తీరాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని కాకినాడలో వివిధ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ, రెయిన్ బో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వనము శ్రీనివాస్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన, గో గ్రీన్..సేవ్ ఎర్త్ అనే నినాదంతో..ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి, ఉదయం మూడు గంటల సేపు తమ వంతు బాధ్యతగా సాగర్ తీరాన ఉన్న చెత్తను తొలగించడం జరిగిందని అధ్యక్షులు లక్ష్మీ నాగేంద్ర పేర్కొన్నారు. రెయిన్‌బో క్లబ్ అధ్యక్షురాలు బాలా త్రిపురసుందరి మాట్లాడుతూ సాగర తీరాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండడంతో చెత్త ఎక్కువగా ఉండడం వల్ల తమ వంతు బాధ్యతగా సాగర తీరాన్ని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సాగర తీరానికి వెళ్ళే ప్రతి ఒక్కరూ బాధ్యతా రహితంగా వ్యవహరించి ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, గాజు సీసాలు పార వేయకుండా డస్ట్ బిన్‌లలో మాత్రమే వేయాలని కోరారు. చప్పిడి వెంకటేశ్వరరావు, వనము శ్రీనివాస్, లక్ష్మి నాగేంద్ర, బాలా త్రిపురసుందరి, సబిత రెడ్డి, సత్య కుమారి, స్వాతి, దీపిక, మణి, ప్రమీల, మాధురి పాల్గొన్నారు.

నేడు పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఫిబ్రవరి 19వ తేదీ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ మరియు జీపీఎఫ్ కేసులను సమీక్షించడానికి అకౌంటెంట్ జనరల్ ఆధ్వర్యంలో అదాలత్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10గంటలకు తూర్పు గోదావరి జిల్లా పరిధి లోని పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధికారులు, డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులు వారి కార్యాలయాల్లో, శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ కేసులు, పెన్షన్ అనుబంధ సమస్యల వివరాలతో హాజరుకావాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్స్ మరియు జిపిఎఫ్ కేసులను సమీక్షించి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుం దన్నారు. పెన్షన్ జిపిఎఫ్ అదాలత్ కార్యక్రమంలో అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్)పి. కిషోర్ రెడ్డి పోలు, డిప్యూటీ అకౌం టెంట్ జనరల్ (అర్హతలు) వి. లలిత్ కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్,/పెన్షన్స్, జి.సునీత, టి. విజయ్ కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్/జిపిఎఫ్. డి చంద్ర శేఖర్ హాజరవు తున్నట్లు తెలిపారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)}
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ ఎర్రంశెట్టి వీరభద్రరావు, తండ్రి: వీర వెంకట సత్యనారాయణ స్వామి, శ్రీ గుమ్మళ్ల సత్యనారాయణ, తండ్రి: సుబ్బారావు** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 1,69,47,938/- (అక్షరాల ఒక కోటి అరవై తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 26.02.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.25.02.2024** నాటికి **రూ. 1,69,47,938/- (అక్షరాల ఒక కోటి అరవై తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిష్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయితీ, వేట్ల పాలెం గ్రామంలో10 ఖాళీ నివాస స్థలములు, సర్వే నెం. 393 య. 8.74 సెంట్లు, ఎస్.నెం. 398/4 య 1.98 సెంట్లు, సర్వే నెం. 402/1బి య 0.79 సెంట్లు, సి.నెం.10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013లో డిటిసిపి కాకినాడ ప్లాన్ కింద మొత్తం 3 సర్వే నెం. యొక్క య. 11.51 సెంట్లు హౌస్ ప్లాట్లుగా మార్చబడింది, ప్లాట్ నెం. 38,39,40,78,79,80,81,82,83,84 మొత్తం 2120 చ.గ.లు లేదా 1772.53 చ.మీ.లు కు సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి.

ఐటెం 1: ప్లాట్ నెం.38 నందు గల 183 చ.గ.లు లేదా 153.72 చ.మీ.లు: తూర్పు: 50 అడుగులు, ప్లాట్ నెం. 37 స్థలము, **పడమర:** 50 అడుగులు, ప్లాట్ నెం. 39 స్థలము, **ఉత్తరం:** 33 అడుగులు, ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 33 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ఐటెం 2: ప్లాట్ నెం.39 నందు గల 183 చ.గ.లు లేదా 153.72 చ.మీ.లు: తూర్పు: 50 అడుగులు, ప్లాట్ నెం. 38 స్థలము, **పడమర:** 50 అడుగులు, ప్లాట్ నెం. 40 స్థలము, **ఉత్తరం:** 33 అడుగులు, ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 33 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ఐటెం 3: ప్లాట్ నెం.40 నందు గల 328 చ.గ.లు లేదా 275.52 చ.మీ.లు: తూర్పు: 50 అడుగులు, ప్లాట్ నెం. 39 స్థలము, **పడమర:** 50 అడుగులు, లేఅవుట్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 59 అడుగులు, ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 59 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ఐటెం 4: ప్లాట్ నెం.78 నందు గల 194 చ.గ.లు లేదా 162.96 చ.మీ.లు: తూర్పు: 50 అడుగులు, ఇతరుల ఇల్లు, **పడమర:** 50 అడుగులు,ప్లాట్ నెం. 79, 80 స్థలము, **ఉత్తరం:** 35 అడుగులు, లే అవుట్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 35 అడుగులు, ప్లాట్ నెం. 82 స్థలము.

ఐటెం 5: ప్లాట్ నెం.79 నందు గల 217 చ.గ.లు లేదా 182.2 చ.మీ.లు: తూర్పు: 33.06 అడుగులు, ప్లాట్ నెం. 78 స్థలము, **పడమర:** 33.06 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 58 అడుగులు, లే అవుట్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 58 అడుగులు, ప్లాట్ నెం. 80 లో స్థలము.

ఐటెం 6: ప్లాట్ నెం.80 నందు గల 213 చ.గ.లు లేదా 178.92 చ.మీ.లు: తూర్పు: 33 అడుగులు, ప్లాట్ నెం. 78, 82 స్థలము, **పడమర:** 33 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 58 అడుగులు, ప్లాట్ నెం. 79 స్థలము, **దక్షిణం:** 58 అడుగులు, ప్లాట్ నెం. 81 లో స్థలము.

ఐటెం 7: ప్లాట్ నెం.81 నందు గల 217 చ.గ.లు లేదా 182.28 చ.మీ.లు: తూర్పు: 33.06 అడుగులు, ప్లాట్ నెం. 82 స్థలము, **పడమర:** 33.06 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 58 అడుగులు, ప్లాట్ నెం. 80 స్థలము, **దక్షిణం:** లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ఐటెం 8: ప్లాట్ నెం.82 నందు గల 190 చ.గ.లు లేదా 159.6 చ.మీ.లు: తూర్పు: 53 అడుగులు, ఇతరుల ఇల్లు, **పడమర:** 50 అడుగులు, ప్లాట్ నెం. 80,81 స్థలము, **ఉత్తరం:** 33 అడుగులు, ప్లాట్ నెం. 78 స్థలము, **దక్షిణం:** 33 అడుగులు, లే అవుట్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ఐటెం 9: ప్లాట్ నెం.83 నందు గల 170 చ.గ.లు లేదా 142.8 చ.మీ.లు: తూర్పు: 35.06 అడుగులు, ఇతరుల ఇల్లు, **పడమర:** 35.06 అడుగులు, ప్లాట్ నెం. 84 స్థలము, **ఉత్తరం:** 44.06 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 44.06 అడుగులు, ప్లాట్ నెం.85 స్థలము.

ఐటెం 10: ప్లాట్ నెం. **84** నందుగల **225** చ.గ.లు లేదా **189** చ.మీ.లు: తూర్పు: ఇతరుల ఇళ్ళు, పడమర: లే అవుట్ ప్లాట్స్‌లో **33** అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: లే అవుట్ ప్లాట్స్‌లో **33** అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. **85** స్థలము.

పైన పేర్కొన్న సరిహద్దులలో స్థలము యొక్క మొత్తం పరిధి 2120 చ.గ.లు స్థలము యొక్క సాధారణ మార్గాలతో అన్ని సౌలభ్యం హక్కులు మొదలైనవి.

ప్రదేశం: కాకినాడ
తేది:12.02.2025

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)} స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ పప్పుల గవర్రాజు, తండ్రి: పప్పుల సత్యనారాయణ** వారు **మా కాకినాడ బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,14,43,242/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా **ఇండియన్ బ్యాంక్** వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 08.04.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-02-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది. 07-04-2024** నాటికి **రూ. 2,14,43,242/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 85 వద్ద 267 చ॥గ॥ లేదా 224.28 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్టీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.06 అడుగులు, ఇతరుల ఇల్లు, **పడమర:** 33 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 83,84 స్థలము, **దక్షిణం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 86 స్థలము.

ఆస్తి 2: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 86 వద్ద 487 చ॥గ॥ లేదా 409.08 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.06 అడుగులు, ఇతరుల ఇల్లు (క్రాస్ బిట్), **పడమర:** 93.06 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 85 స్థలము, **దక్షిణం:** బిట్ క్రాస్‌లో ఉన్నందున కొలత లేదు మరియు సరిహద్దు లేదు.

ఆస్తి 3: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 104 వద్ద 371 చ॥గ॥ లేదా 311.64 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 59.03 అడుగులు, ప్లాట్ నెం. 87 స్థలము, **పడమర:** 59.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 55.00 అడుగులు: ప్లాట్ నెం. 55 స్థలము, **దక్షిణం:** 56.03 అడుగులు, ఇతరుల ఇల్లు.

ఆస్తి 4: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 122 వద్ద 208 చ॥గ॥ లేదా 175.72 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.03 అడుగులు, ప్లాట్ నెం. 107 స్థలము, **పడమర:** 33.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 121 స్థలము, **దక్షిణం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 123 స్థలము.

ఆస్తి 5: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 123 వద్ద 208 చ॥గ॥ లేదా 175.72 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.03 అడుగులు, ప్లాట్ నెం. 107 స్థలము, **పడమర:** 33.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 122 స్థలము, **దక్షిణం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 124 స్థలము.

ఆస్తి 6: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 124 వద్ద 280 చ॥గ॥ లేదా 235.20 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 44.06 అడుగులు, ప్లాట్ నెం. 105 స్థలము, **పడమర:** 56.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 123 స్థలము, **దక్షిణం:** 57.06 అడుగులు, ఇతరుల ఇల్లు.

ఆస్తి 7: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 125 వద్ద 273 చ॥గ॥ లేదా 229.32 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 40.09 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 53.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 126 స్థలము, **దక్షిణం:** 61.03 అడుగులు, ఇతరుల ఇల్లు.

ఆస్తి 8: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 134 వద్ద 220 చ॥గ॥ లేదా 184.80 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 33.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 135 స్థలము, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 133 స్థలము.

ఆస్తి 9: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 141 వద్ద 220 చ॥గ॥ లేదా 184.80 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 33.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 142 స్థలము, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 140 స్థలము.

ఆస్తి 10: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 142 వద్ద 341 చ॥గ॥ లేదా 286.44 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతి, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 50.00 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 52.03 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 141 స్థలము.

ప్రదేశం: కాకినాడ, తేది:12.02.2025 **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.**

ప్రశాంత వాతావరణంలో ఈడిఎం పరీక్ష : కలెక్టర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌కి సంబంధించిన డిస్ట్రిక్ మేనేజర్ (ఈ డి ఎం) కాంట్రాక్టు పోస్టుల కోసం నిర్వహించిన వ్రాత పరీక్షకు 93 మంది హాజరైయ్యారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ పోస్టులకు మొత్తం 115 మంది హాజరు కాగా 93 మంది హాజరయ్యారని అన్నారు. ఎంపికైన వారిని పొరుగు సేవల ద్వారా వినియోగించుకుంటామన్నారు. ప్రశాంతంగా జరిగిన ఈ పరీక్షలను పరిపాలనాధికారి ఎండి ఆలీ, సెక్షన్ సూపరింటెండెంట్ మహేశ్వరి పర్యవేక్షించినట్లు తెలిపారు.

ప్రతి పౌరుడు చట్టానికి లోబడి నడుచుకోవాలి : రత్న ప్రసాద్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రతి ఒక్క పౌరుడు చట్టానికి లోబడి నడుచుకోవాలని అప్పుడే నేరాలు నిరోధించడం సాధ్యపడుతుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ దుగ్గిరాలలోని సెయింట్ విన్సెంట్ డిపాల్ డిగ్రీ కాలేజీలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన నమోదు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పౌరుడు చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ముఖ్య ఉద్దేశమన్నారు. అందులో భాగంగా ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏలూరు రవాణా శాఖ అధికారి కె.కృష్ణారావు మాట్లాడుతూ వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్‌ను తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు.

యువతీ, యువకులకు వారి సంరక్షకుని హామీతో మాత్రమే లైసెన్స్ ఇస్తారని వీరు గేరు లేని చిన్న వాహనాల నడపడానికి మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఆన్లైన్ విధానం ద్వారా ఎల్ఎల్ఆర్‌కు నమోదు చేసుకుని 30 రోజుల తర్వాత నుంచి ఆరు నెలల కాల వ్యవధిలో శాశ్వత డ్రైవింగ్ లైసెన్సను పొందవచ్చని తెలియజేశారు.ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లో మాట్లాడుతున్నారని, ప్రమాదాలకు ఇది ఒక ముఖ్య కారణం అవుతుందనేది గుర్తించాలని సూచించారు. సెయింట్ విన్సెంట్ డిపో కాలేజ్ ప్రిన్సిపల్ రోబిన్ మాట్లాడుతూ అవగాహన సదస్సులు నిర్వహించటం వల్ల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలుగుతుందని కాలేజీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు

ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్!

విశాలాంధ్ర/రాజమహేంద్రవరం : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా 'అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)' కోసం ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిందని సంస్థ ప్రతినిధులకు ప్రకటన తెలిపారు. భారతదేశంలో గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70 శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతు న్నారన్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని 'మేరా పశు మేరా పరివార్' అనే నేపథ్యంతో జరుపుకుందని స్పష్టం చేశారు. ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించిందన్నారు. ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, 'ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్‌లో, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ 'పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయన్నారు.

ఇండియన్ బైంక్ Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

APPENDIX – IV {RULE-8(1)}

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీత :1) శ్రీ పప్పుల సాయి బాబు, తండ్రి: పప్పుల సత్యనారాయణ** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 29,87,285/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా **ఇండియన్ బ్యాంక్** వారికి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 23.09.2024 న జారీచేయబడినది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-02-2025 న** స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.23.09.2024** నాటికి **రూ. 29,87,285/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీల పై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు

ఆస్తి 1: ఆ ముక్క మరియు పార్శిల్ అన్ని 196.6 చ.గ.లు లేదా164.43 చ.మీ. ఆర్‌సిసి పైకప్పు భవనం బేరింగ్ డోర్ నెం. 5-122/జె, సర్వే నెం.లు 75/2, 78, అసెస్‌మెంట్ నెం. 1080, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ యొక్క పరిధిలో కొలతలకు సరిహద్దులు: **తూర్పు:** 43'00" అడుగులు లేదా 13.100 మీ: 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 37'00" అడుగులు లేదా 11.270 మీ: ఎస్ఆర్ఎంటి స్థలము (కెవిఆర్ ఫోర్గింగ్స్), **ఉత్తరం:** 36'00 అడుగులు లేదా 10.970 మీ: ఆచంటశివ పద్మనాభంకు చెందిన స్థలము, **దక్షిణం:** 52'06" అడుగులు లేదా 16.00 మీ: ఎస్ఆర్ఎంటి స్థలము (కెవిఆర్ ఫోర్గింగ్స్). పైన పేర్కొన్న సరి హద్దులలోఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 196.60 చ.అ.ల మొత్తం పరిధి, సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్యం హక్కులు మొదలైనవి.

ఆస్తి 2: ఆ ముక్క మరియు పార్శిల్ అన్ని 156.66 చ.గ.లు లేదా130.99 చ.మీ. ఖాళీగా ఉన్న రెసిడెన్షియల్ స్థలము సర్వే నెం. 75/2, 79, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ యొక్క పరిధిలో కొలతలకు సరిహద్దులు: **తూర్పు:** 60'00" అడుగులు లేదా 18.280 మీ: 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 60'00" అడుగులు లేదా 18.280 మీ: ఎస్ఆర్ఎంటి స్థలము (కెవిఆర్ ఫోర్గింగ్స్), **ఉత్తరం:** 11'00 అడుగులు లేదా 3.350 మీ: 100 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 36'00" అడుగులు లేదా 10.970 మీ: ఆచంట వెంకట రమణకు చెందిన స్థలము. పైన పేర్కొన్న సరిహద్దులలోఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 156.66 చ.అ.ల మొత్తం పరిధి, సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్యం హక్కులు మొదలైనవి.

ప్రదేశం: కాకినాడ
తేది: 12.02.2025

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, కాకినాడ శాఖ, కాకినాడ జిల్లా.

అన్నదాతలకు శాస్త్రవేత్తల సూచనలు

విశాలాంధ్ర - కడియం : కడియం మండలంలో సాగుబడిలో వున్న దాళ్వా వరి పంట ఆరోగ్యంగానూ, చిరు పొట్ట దశలో ఉన్నదని, చివరి ఎరువుల మోతాదులో భాగంగా ఎకరాకు 50 కిలోల యూరియా, 20 కిలోలు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాసులు తెలియజేసారు. మండలంలోని మురమండలో వ్యవసాయ అధికారిణి కె.ద్వారకాదేవి సమక్షంలో మంగళవారం జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పాల్గొని అన్నదాతలకు పలు సూచనలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో వరికి మచ్చ తెగులు ఆశించి, పైరు పసుపు రంగుకి మారిందన్నారు. నివారణకు జినేబ్ (జెడ్ -78) 2గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏవో ద్వారకాదేవి రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - చాగల్లు : స్థానిక చాగల్లు పరిషత్ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 గురునాథం పాల్గొని మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి అభ్యాసం నైపుణ్యాలను పెంచుకోవడం కోసం అంగన్వాడీ కార్యకర్తలకు వారం రోజుల పాటు ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని దీనిని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 54 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంఈఓ 2 సుభాకార్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మోహనకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

విశాలాంధ్ర ఏలూరు:ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తపాలా బ్యాలెట్‌కు అవకాశం కల్పించినట్లు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఇందుకోసం ఏలూరు కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయుకేంద్రం ఏర్పాటు చేశారు. ఈనెల 27న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం, ఎన్నికల విధులలో పాల్గొను సిబ్బంది వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునన్నారు. ఎన్నికల విధులలో పాల్గొను సిబ్బంది వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫారం-12 ను జిల్లా రిటర్నింగ్ అధికారి, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం/జిల్లా కలెక్టర్, ఏలూరు వారికి ఈనెల 20 సా.గం.5 లోపు సమర్పించా లన్నారు.సిబ్బంది ఫారం-12 ను eluru.ap.gov.in నుండి డౌన్లోడ్ చేసుకొన వలసింది గా కోరారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేయు సిబ్బంది ఫారం-12తో పాటు వారికి డ్యూటీ కేటాయింపు చేసిన ఉత్తర్వులు ప్రతి జతపరచ వలసిందిగా కోరారు.

చలో తునికి బయలుదేరిన మురళి రాజును అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మాజీమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా చలో తుని కార్యక్రమంకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు ముదునూరి మురళీ రాజు మంగళవారం చలో తుని కార్యక్రమంకు నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో బయలుదేరగా స్థానిక పోలీసులు ధర్మవరం మెయిన్ రోడ్డుమీద అడ్డుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు పోలీసులు మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ లక్ష్మీకాంత వైసిపి నాయకులు మురళి రాజు తుని వెళ్తే 144 సెక్షన్ అమల్లో ఉందని అరెస్టు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం మురళి రాజు భారీ వైసిపి శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజాకు మద్దతుగా తుని బయలుదేరి వెళ్లారు. అలాగే గొల్లప్రోలు టోల్ ప్లాజా దగ్గర ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబును, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంత బాబు, రామచంద్రపురం నియోజవర్గం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్, ముదునూరి మురళి రాజులు తుని బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మురళి రాజు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో టిడిపికి మెజారిటీ లేకపోయినా వైసిపి కౌన్సిలర్లు లాక్కోవడానికి చేసే ప్రయత్నం చాలా దారుణం అన్నారు. ఈ ప్రయత్నాన్ని మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా సమర్థవంతంగా అడ్డుకున్నారన్నారు. దీంతో చేసేదిలేక కూటమి ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేయించిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అరాచక పాలన చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట భారీగా కార్లతో ర్యాలీ నిర్వహించారు.